కురవి: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, బీఆర్ఎస్ నేతలు



మహబూబాబాద్ రూరల్: గాంధీ విగ్రహం వద్ద మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు

డోర్నకల్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపీపీ బాలూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి

కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు..

- 420 హామీలిచ్చి.. 420 రోజులు
- ఏ ఒక్క హామీని అమలు చేయని ప్రభుత్వం
- గ్యారెంటీల పేరుతో రేవంత్‌రెడ్డి మోసం
- బీఆర్ఎస్ నాయకుల ధ్వజం
- గాంధీ విగ్రహాలకు వినతి పత్రాల అందజేత

మహబూబాబాద్ రూరల్, జనవరి 30 : ఆరు గ్యారెంటీల పేరుతో రేవంత్‌రెడ్డి పేద ప్రజలను మోసం చేశారని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి, కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కవిత మాట్లాడుతూ.. కేవలం అధికారంలోకి రావడానికే కాంగ్రెస్ పార్టీ అలవిగాని హామీలెన్నో ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో రైతులకు పెట్టుబడి సాయం, రైతుబీమా, పంటలకు మద్దతు ధరలను అందించిందన్నారు. కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేశారని, రేవంత్ రెడ్డి అపరిచితుడిలా ఉదయం ఒక మాట, సాయంత్రం ఒక మాట మాట్లాడుతూ ప్రజలను అయోమయంలో పడేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఎలాంటి సమస్యలు రాకూడదని రెండు సీజన్లకు రైతుబంధును సకాలంలో వేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా అనర్హులకు కేటాయించారని అన్నారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న, భరత్ కుమార్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, తేళ్ల శ్రీను, లూనావత్ అశోక్‌నాయక్, మహబూబ్ పాషా, ముత్యం వెంకన్న, ఎండీ ఫరీద్, రఘు, నవీన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మనసు మార్చండి..

కురవి: 420 హామీలిచ్చి 420 రోజులైనా అమలు చేయకుండా రోజుకో మాట మారుస్తూ అన్ని వర్గాల ప్రజల మోసం చేస్తున్న కాంగ్రెస్ పెద్దల మనసు మార్చాలని కోరుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా కురవి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి గురువారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వినతి పత్రం అందజేశారు. ముందుగా మండల కేంద్రంలోని నేరడ క్రాస్ రోడ్డు నుంచి గాంధీసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహాత్ముడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ఆరు గ్యారెంటీలు..,13 వాగ్దానాలు.., 420 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14నెలలు పూర్తయినా ఒక్క ఫ్రీ బస్సు తప్ప ఎలాంటి హామీ అమలు కాకపోవడం విచారకరమన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు తమ వ్యతిరేకతను ఓటు రూపంలో తెలియజేస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల మనసును మహాత్మా గాంధీ మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి, దొంగలి నర్సయ్య, సొసైటీ చైర్మన్‌లు దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, కొండపల్లి శ్రీదేవి, నరసింహారావు, సంగెం భరత్, చిన్నం భాస్కర్, బాదె నాగయ్య, కిశోర్‌వర్మ, రాంచంద్రయ్య, గణేశ్, శ్రీనివాస్, వినోద్, సైదులు, వెంకన్న, యతిరాజ్, పెద్ది వెంకన్న, చంద్రారెడ్డి, రాజునాయక్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కేసముద్రం : హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గుగులోత్ వీరూనాయక్, మహ్మద్ రఫీ, కిరణ్‌కుమార్, వెంకన్న, రాజేశ్, కుమారస్వామి, దేవేందర్, తారసింగ్, తరుణ్ పాల్గొన్నారు.

420 హామీలు అమలు చేయాలి

డోర్నకల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదని మాజీ ఎంపీపీ బాలూనాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం డోర్నకల్ మసీదు సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

గూడూరు, జనవరి 30 : ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేసి నిరసనను వ్యక్తం చేశారు. గురువారం గాంధీ వర్ధంతి బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ మాట్లాడుతూ..హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చీదురు వెంకన్న, బోడ ఎల్లయ్య, భూక్య సురేశ్, బత్తుల యాదగిరి, మండల కుమార్, నూకల అశోక్, ఎడ్ల రమేష్, సంపంగి రాములు, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

గార్ల, జనవరి 30 : ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని గాంధీపార్కు వద్ద గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, నాయకులు పానుగంటి రాధాకృష్ణ, మీగడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతును విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నెల్లికుదురు : నాడు కేసీఆర్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉన్నాడు.. నేడు రేవంత్‌రెడ్డి రైతులకు పంటసాయం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని సరిగ్గా అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని గాంధీజీ చిత్రపటానికి వితిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, నాయకులు బాలాజీనాయక్, బత్తిని అనిల్, మురళీ, ఆకుల జగ్గయ్య, బిక్కు నాయక్, భీముడు, మాన్‌సింగ్, మహేశ్, వివేక్, అశోక్, రమణ పాల్గొన్నారు.

ఏ ఒక్క హామీ అమలు చేయలే..

నర్సింహులపేట : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులైనా ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, మహాత్మా కాంగ్రెస్ పార్టీకి మంచి బుద్ధి ప్రసాదించమని కోరుతూ గురువారం మండలకేంద్రంలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ మాట్లాడుతూ.. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి.., తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు బండి రమేశ్, కర్ల నాగన్న, జగదీశ్వర్, సర్వర్‌పాషా, బాలు, వెంకన్న, వెంకటేశ్వర్లు, లక్పతి పాల్గొన్నారు.

పెద్ద వంగరలో..

పెద్దవంగర, జనవరి 30 : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని వడ్డెకొత్త పల్లి గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్, సుధీర్, సాయిలు, భాస్కర్, రఘు, పటేల్‌నాయక్, వెంకటరామయ్య, గంగాధర్, వీరన్న, శ్రీను, ఉషయ్య, భిక్షపతి, అనుదీప్, పాల్గొన్నారు.

గూడూరు: గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నెల్లికుదురు: అంబేద్కర్ సెంటర్‌లో గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట: గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర: వడ్డెకొత్తపల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

గార్లలో..

కేసముద్రం: గాంధీ విగ్రహానికి..

మిర్చి రైతుల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 30 : వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మిర్చి పంటను పండిస్తే సరైన ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మార్కెట్‌లో వచ్చే ధరను చూస్తే రైతులు గుండెల్లో దడ పుడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధరలను ప్రకటించాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో శెట్టి వెంకన్న, రాజన్న, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, కృష్ణయ్య, రాంమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

ఇరు వర్గాల ఘర్షణ : పీఎస్‌లో ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్, జనవరి 30 : ఇంటి స్థలం హద్దు విషయంలో రెండు కుటుంబాలు ఘర్షణ పడిన ఘటన గురువారం ఉదయం జరిగింది. రూరల్ ఎస్సై దీపికా కథనం ప్రకారం.. లక్ష్మీపురం (బ్రాహ్మణపల్లి) గ్రామంలో ఆలకుంట్ల దేవమ్మ, నర్సయ్య, ఉప్పలయ్య, స్వరూప ఇంటి స్థలం హద్దు విషయంలో మరో కుటుంబానికి చెందిన గుంజె రాజు, శ్రీను, వీరయ్య ఘర్షణ పడి ఒకరికి ఒకరు కొట్టుకున్నారు. ఇరు కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై పేర్కొన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్ : లాడ్జిలో ఉరేసుకొని ఒకరు మృతి చెందిన ఘటన పట్టణంలో గురువారం జరిగింది. టౌన్ ఎస్సై శివకుమార్ కథనం ప్రకారం.. పట్టణంలోని శివప్రియ లాడ్జిలో బుధవారం ఏపీ విశాఖపట్నానికి చెందిన పవన్‌ప్రేమ్‌కుమార్ (30) రూమ్‌ను ఒక్క రోజుకు అద్దె తీసుకున్నాడు. మరుసటి రోజు రూమ్‌ను క్లీన్ చేసేందుకు లాడ్జి సిబ్బంది రూమ్ తలుపులు కొడితే తీయకపోవటంతో వెంటనే అనుమానంతో కిటికీ తలుపుల నుంచి చూడగా ఫ్యాన్‌కు టవల్‌తో ఉరేసుకొన్నాడు. సిబ్బంది వెంటనే లాడ్జి నిర్వాహకులకు సమాచారం ఇవ్వగా, వారు పోలీసులు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఏరియా దవాఖానకు తరలించారు.

బీసీ మహాగర్జనకు తరలి రావాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 30 : వచ్చే నెల 2న వరంగల్‌లో జరుగే బీసీ మహాగర్జనకు తరలిరావాలని తెలంగాణ మురారి మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేశ్ కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయరంగంలో ముదిరాజ్‌లకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరన్న, ఉప్పలయ్య, రామ్మూర్తి, వీరభద్రం పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 30 : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల 3 నుంచి 22 వరకు జరుగే ప్రాక్టికల్ పరీక్షలకు 40 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. అన్ని కేంద్రాల వద్ద నిరంతరం విద్యుత్, తాగునీరు, మెడికల్ శిబిరాలు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా ఇంటర్ అధికారి మధార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కొత్తగూడ, జనవరి 30 : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో అమరవీరుల, సర్వోదయ దినోత్సవం, షహీద్ దివాస్, గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాచరచన, వక్తృత్వ పోటీలను గురువారం నిర్వహించినట్లు హెచ్ఎం రవీందర్ తెలిపారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. పాటల పోటీల్లో మొదటి బహుమతి డీఎస్ ఇందు, ద్వితీయ బహుమతి బీ ఇందు, ఉపన్యాసం మొదటి బహుమతి ఇంప, ద్వితీయ బహుమతి రుచిత, వ్యాస రచన పోటీల్లో డీఎస్ ఇందు, ద్వితీయ బహుమతి మీనాక్షి, తృతీయ బహుమతి నవ్యకు గెలుపొందగా వారికి బహుమతులను ప్రదానం చేశారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

బయ్యారం, జనవరి 30 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిళ్లకంటి సూర్యం, జిల్లా నాయకుడు జగన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న భక్తుల కృష్ణ, గుట్టయ్య, వంగ రమేశ్, నరసింహారావు, గొడుగు వెంకన్న పాల్గొన్నారు.

పుట్టిన రోజుకో మొక్క..

బయ్యారం, జనవరి 30: పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన హరితహారం స్ఫూర్తితో ఓ బాలుడు తన పుట్టిన రోజుకో మొక్కను నాటి ఆదర్శంగా నిలుస్తున్నాడు. మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన దూదిపాళ్ల రాజేశ్, అనూష దంపతుల కొడుకు నిహాల్ తన ఏడో పుట్టిన రోజు సందర్భంగా ఇంట్లో మొక్కను నాటాడు. ప్రతి పుట్టిన రోజుకు మొక్కను నాటుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

మొక్క నాటుతున్న నిహాల్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్ : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు జీరోవన్‌జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులకు గెజిటెడ్ హోదా కల్పించాలన్నారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, యాకూబ్, రాజేశ్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అందించాలి

మహబూబాబాద్ రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు సూర్యం అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు పేర్కొన్నదని, రోజురోజుకూ నిత్యావసరాల ధరలు పెరుగుతున్నా కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు. కార్యక్రమంలో మహేందర్, రామూలాల్, శ్రీనివాస్, ఉపేందర్, సోమయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 30 : విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఫాతిమా హైస్కూల్‌లో నిర్వహించిన నేషనల్ గ్రీన్‌కోర్ వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు మన చుట్టూ పరిసరాల్లో దొరిగే వస్తువులతో అనేక పరికరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. మంచి వస్తువులు తయారు చేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ విద్యాసాగర్, మందుల శ్రీరాములు, గురునాథరావు, అప్పారావు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్ : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రావు, రాములు, అప్పారావు పాల్గొన్నారు.

నేడు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

కురవి, జనవరి 30 : ఎఫ్‌పీఎస్‌టీ(ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్) తెలంగాణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ముత్యాల శ్రీధర్, జిల్లా కోశాధికారి వెంపటి విజయ్‌రాజ్ తెలిపారు. మధ్యాహ్నం 1.30గంటలకు టెస్టు మొదలవుతుందని, మండలంలోని అన్ని పాఠశాలల స్థాయిలో ప్రథమంగా వచ్చిన టాప్ ముగ్గురు విద్యార్థులు మండల స్థాయిలో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన టాప్ ముగ్గురు విద్యార్థులు ఫిబ్రవరి 4న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారన్నారు.

రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

మరిపెడ : సామాజిక సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్‌ను వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కీసర రమేశ్‌రెడ్డి, లింగాల మహేశ్‌గౌడ్ గురువా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. కొన్ని జిల్లాలో సర్వే చేసిన ఉపాధ్యాయులకు బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారని, మహబూబాబాద్ జిల్లాలో కాలేదన్నారు. రెమ్యునరేషన్‌తో పాటు పని చేసిన రోజులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరారు.

ఎంసీపీఐ మండల అధ్యక్షుడిగా కిషన్‌నాయక్

దంతాలపల్లి, జనవరి 30 : ఎంసీపీఐ మండల అధ్యక్షుడిగా గుగులోత్ కిషన్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం కమిటీ వివరాలను జిల్లా కమిటీ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి వెల్లడించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ తనకు మండల అధ్యక్షుడి పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పంటపొలాల పరిశీలన

ఇనుగుర్తి, జనవరి 30 : మండల కేంద్రంతో పాటు కోమటిపల్లి గ్రామంలో వరి, పత్తి, పసుపు పంటలను హైదరాబాద్‌లోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ స్కీం డైరెక్టర్ ఆర్ విజయకుమారి గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటలపై వారు పెడుతున్న పెట్టుబడులను తెలుసుకోని, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్ సూపర్‌వైజర్ రాంచరణ్, రైతులు సంగెం సతీశ్, సదానందం, సురేశ్, కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

తొర్రూరు, జనవరి 30 : మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ వేతనాలను తక్షణమే చెల్లించాలని ఈజీఎస్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవో మధుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టీఏల జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఎఫ్ఏల సంఘం మండల అధ్యక్షుడు సతీశ్, సిబ్బంది సుధాకర్, కిషన్, కృష్ణ, పద్మ, ఉమ, రజిత, యాకలక్ష్మి పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కురవి(సీరోలు), జనవరి 30 : సీరోలు మండలం రేకులతండా, వస్రాంతండాల్లో మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ, సీరోలు పోలీసులు సంయుక్తంగా గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 500లీటర్ల బెల్లం పానకం, వంద లీటర్ల గుడుంబాను ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సీఐ చిరంజీవి, సీరోలు ఎస్సై నగేశ్ మాట్లాడుతూ.. గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మున్నూరుకాపు సంఘం గ్రామ కమిటీ

ఇనుగుర్తి, జనవరి 30 : మండలంలోని చిన్నముప్పారం మున్నూరుకాపు గ్రామ కమిటీని గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయిలి ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఆది చందు, ప్రధాన కార్యదర్శి కామినేని హరికృష్ణ, కోశాధికారి దాసరి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులుగా పాశం యాకాంబ్రం, రాయిలి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు రాయిలి ఉపేందర్, కొక్కు ప్రభాకర్, గౌరవ సలహాదారులు బాలరాజు, సోమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్, యూత్ అధ్యక్షుడిగా మధును ఎన్నుకున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నెల్లికుదురు : వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో బుధవార అర్ధరాత్రి జరిగింది. ఎస్సై రమేశ్‌బాబు కథనం ప్రకారం.. నర్సింహులగూడెం గ్రామానికి చెందిన చల్లమల్ల గుట్టస్వామి(54) ఈ నెల 6న తన ఇంటి ఎదుట ఉన్న చెట్లను తొలగించి చదును చేసే క్రమంలో పెద్దూరి నర్సయ్య నెట్టేశాడు. దీంతో గుట్టస్వామి కిందపడి కాలుకు తీవ్ర గాయమైంది. దవాఖానలో చూపించినా నయం కాకపోవడంతో తిరిగి మళ్లీ దవాఖానకు వెళ్లాడు. కిడ్నీలు 2 పూర్తిగా చెడిపోయాయయని, డయాలసిస్ చేయాలని, లివర్‌కు డ్యామెజ్ అయిందని వైద్యులు నిర్ధారించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి గుట్టస్వామి మృతి చెందారు. భార్య హైమ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గార్ల, జనవరి 30 : పశు సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు జంతువులపై ప్రేమను కలిగి ఉండాలన్నారు. అనంతరం విజేతలకు బ